# 469.

"సింహాసనమందు ఆసీనుడై యుండువాని కుడిచేతిలో నుండి ఆ గ్రంధమును తీసికొనెను" ప్రకటన 5:7

పల్లవి: ఓ కరుణానిధి, మహా ప్రభుయేసు
నీవే సింహాసనాసీనుడవైతివి

1. సత్య స్వరూపివి పరిశుద్ధుడవు - దావీదు తాళము కల్గియున్నావు
నీవు తెరచినది మూయగలేరు
బంధించినది తెరువగలేరెవ్వరు - నీ మహాత్మ్యమదే॥ఓ కరుణా॥

2. ఏడు నక్షత్రములు నీ చేత కలవు - దీప స్తంభముల మధ్య
సంచరించెదవు - జీవించువాడవు ఆది అంతములు - రెండంచుల
ఖడ్గము కలిగిన ప్రభువా - అదియే నీ ఘనత॥ఓ కరుణా॥

3. అగ్నివంటి నేత్రములు కల్గి - అపరంజివంటి పాదములు కలిగి
దేవుని ఏడు ఆత్మలు కలిగి - గ్రంధము తెరచే యోగ్యుడవీవే
ధన్యుడవు నీవే ॥ఓ కరుణా॥

4. నమ్మకమైన సత్యసాక్షియు - సర్వసృష్టికి కర్తయైయుండి
నీతిమంతుడు బహు జ్వాలామయుడు ధీర్ఘశాంతుడు
శక్తిమంతుడు - ఆమెన్ అనువాడు॥ఓ కరుణా॥

5. ఎల్లరు ప్రభుని స్తుతించెదరు - సాగిల పడెదరు కృతజ్ఞులై
ఆశ్చర్యక్రియలు చేసితివంచు - ప్రభువా నీవే అగమ్యుడవంచు
నిను కొనియాడెదము ॥ఓ కరుణా॥